తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
01 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

# బీఎంఎస్ కృషి ఫలితంగా విజయం

## బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :** అఖిల భారతీయ కధాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) దీర్ఘకాలికమైన దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమలలో జూలై 23 నుంచి సెప్టెంబర్ 17 వరకు అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) చేపట్టిన ఆందోళనల ఫలితంగా కోల్ ఇండియా కాంట్రాక్ట్ కార్మికుల కోసం ప్రధాన నిర్ణయాలు తీసుకున్నట్టు బీఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి తెలిపారు. జూలై 31, 2025న జరిగిన 481వ కోల్ ఇండియా బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో, చట్టబద్ధమైన నిబంధనలు, ఇప్పటికే ఉన్న ప్రయోజనాలు, కాంట్రాక్ట్ కార్మికులకు అదనపు లాభాలు కల్పించేందుకు ఆమోదం లభించిందని పేర్కొన్నారు.

**కోల్ ఇండియా బోర్డు తీసుకున్న ముఖ్య నిర్ణయాలు:**

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన, కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేక శిబిరాల ద్వారా కింది బీమా పథకాలలో నమోదు చేయడానికి చర్యలు చేపడతారు.ప్రధాని జీవన్‌జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై),ప్రధాని సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై),ఇండియా పోస్ట్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ (ఐపీఏఐ), క్వార్టర్స్/గృహ సౌకర్యం,మూడు సంవత్సరాల లోపు కాంట్రాక్టులకు అవసరమైతే కాంట్రాక్టర్ల కార్మికుల కోసం శిబిరాలు నిర్మించడానికి స్థలాన్ని సంస్థలు అందజేస్తాయి.మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాంట్రాక్టులకు: మిగులు క్వార్టర్లను కో-టెర్మినస్ ప్రాతిపదికన (కాంట్రాక్ట్ కాలవ్యవధి వరకు) లీజుపై ఇవ్వడానికి అనుమతి, నామమాత్రపు అద్దె, కాషన్ డిపాజిట్ ఆధారంగా సాధ్యమైన చోట ప్రస్తుత క్వార్టర్లను కాంట్రాక్టర్ల కార్మికులకు గృహ సౌకర్యంగా వినియోగించుకోవడానికి అవకాశం.

**విద్యా సౌకర్యం:**

సీఐఎల్/అనుబంధ సంస్థల సంస్థలలో కనీసం ఒక సంవత్సరం పాటు పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికుల పిల్లలకు (సీఎంపీఎఫ్/ఈపీఎఫ్ ఖాతా ద్వారా నిర్ధారించబడుతుంది) క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం విద్యా సౌకర్యం అందించబడుతుంది.కంపెనీ నిధులతో నడిచే పాఠశాలల్లో, రెగ్యులర్ ఉద్యోగుల పిల్లలతో సమానంగా సబ్సిడీ రేట్లకు ట్యూషన్ ఫీజులు వసూలు చేయవచ్చు.ఐఐటీలు/నిట్/ప్రభుత్వ వైద్య/ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు/ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలు పొందే కాంట్రాక్టర్ కార్మికుల పిల్లలకు ట్యూషన్ ఫీజులో 50% వరకు ఆర్థిక సహాయం అందించవచ్చు.అటువంటి విద్యార్థులను అభినందించడం కూడా పరిగణనలోకి తీసుకోబడుతుంది.

**వైద్య సౌకర్యం:**

కంపెనీ ఆసుపత్రులు/డిస్పెన్సరీలలో కాంట్రాక్టు వ్యవధితో పాటు, కాంట్రాక్టర్ కార్మికుల జీవిత భాగస్వామి, 18 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలకు ఓపీడీ వైద్య సౌకర్యాలు విస్తరించబడతాయి.ఇతర సౌకర్యాలు సీఐఎల్ అవగాహన ఒప్పందం ప్రకారం సాధారణ బ్యాంకు జీతం ఖాతా నుండి కార్పొరేట్ జీతం ప్యాకేజీ పథకానికి మార్చడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కాంట్రాక్టర్ల కార్మికులలో అవగాహన కల్పించి, అందరికీ కవరేజ్ ఉండేలా విస్తరించాలి.తదితర డిమాండ్లు పరిష్కరించబడ్డాయని కొత్తకాపు లక్ష్మారెడ్డి తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలులోకి వచ్చిన ఈ నిర్ణయాలను సింగరేణిలో కూడా తక్షణమే అమలు చేయాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఏంఎస్-బీఎంఎస్) తరపున డిమాండ్ చేస్తామని లక్ష్మారెడ్డి తెలిపినట్టు బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

సెప్టెంబర్ 3న కరీంనగర్ కు విచ్చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను ..

పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన ప్రోగ్రాం ను సక్సెస్ చేయాలి..

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, ఆగస్టు 31 (జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుని హెూదాలో మొదటిసారిగా సెప్టెంబర్ 3న కరీంనగర్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రామచందర్ రావు కు ఘన స్వాగతం పలకాలని, అనంతరం పట్టణంలోని కొండ సత్యలక్ష్మి గార్డెన్స్ లో జరిగే పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా తలపెట్టిన ప్రోగ్రాంలన్నీ సక్సెస్ చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలని, ఆయా ప్రోగ్రాం ల నిర్వహణ కోసం నియమింపబడ్డ ఇన్చార్జులు తమ తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మిగతా 8లో

# ఎస్‌బీఐ బ్యాంక్ భారీ దొంగతనం

## 44 మంది అరెస్ట్..ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులు..

- 15.237 కిలోల బంగారు ఆభరణాలు రికవరీ..
- రూ.1,61,730 నగదు రికవరీ..
- విలేకరుల సమావేశంలో సీపీ అంబర్ కిషోర్ ఝా..



**గోదావరిఖని, జనంసాక్షి :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో దొంగతనం జరిగింది. దొంగతనానికి సంబంధించి గత నెల 23వ తేదీన చెన్నూర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలను రామగుండం పోలీసు కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఆగస్టు 23వ తేదీ ఉదయం 10 గంటలకు రీజినల్ మేనేజర్ రితేష్ కుమార్‌గుప్తా చెన్నూర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారని సీపీ తెలిపారు.ఆయన ఫిర్యాదు ప్రకారం బ్యాంకులో 402 గోల్డ్‌లోన్ ఖాతాల ఆభరణాలు (25.17 కిలోల బంగారం) విలువ రూ.12.61 కోట్లు, నగదు రూ.1.10 కోట్లు దుర్వినియోగం చేసి దొంగలించారన్నారు.

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు బాధ్యతను జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్‌కు అప్పగించామని సీపీ పేర్కొన్నారు.దర్యాప్తు అధికారి..ప్రత్యేక బృందాలు బ్యాంకును తనిఖీచేసి, సాంకేతిక ఆధారాలను సేకరించి, మిగతా8లో

# ఆరోగ్య శ్రీ సేవలు ఆగిపోవడం బాధాకారం..

నియోజకవర్గంలో ని మెట్ పల్లి, కోరుట్ల హాస్పిటల్ సమస్యలు నెరవేర్చలేదు

ఆశ వర్కర్ల జీతాలు 18000 వెంటనే చేయాలి.ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



వార్తా మెయిన్ పేజీలో

## బ్యాంకు ఉద్యోగాల పోటీ పరీక్షలకు

# టి-సాట్ ఆన్ లైన్ స్పెషల్ కోచింగ్

సెప్టెంబర్ ఒకటి నుండి అక్టోబర్ 3 వరకు

35 రోజుల పాటు 100 ఎపిసోడ్స్ ఉదయం-సాయంత్రం

నిపుణ, విద్య ఛానళ్లలో ప్రతి రోజూ ప్రత్యేక ప్రసారాలు

సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి

వార్తా మెయిన్ పేజీలో

## గర్రెపల్లి మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు స్పాట్ అడ్మిషన్స్ : ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్ కౌర్



**సుల్తానాబాద్,ఆగస్టు 31(జనంసాక్షి) :** మండలం లోని గర్రెపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో స్పాట్ అడ్మిషన్ తీసుకు%శీ%టున్నట్లు ప్రిన్సిపల్ గొల్డీ బల్బీర్ కౌర్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు.విద్యార్థులు టీ.సి, బోనోఫైడ్,కులం, ఆదాయం సర్టిఫికెట్ లతో పాటు ఆధార్ కార్డు తీసుకోని పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 9397034734, 986662 2545 నెంబర్లు సంప్రదించాలని, ప్రిన్సిపాల్ గోల్డ్ బల్బీర్ కౌర్ కోరారు.

## గణనాథుని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



**సుల్తానాబాద్,ఆగస్టు 31(జనంసాక్షి) :** గణనాథుని దయవల్ల జిల్లాలోని ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని, గణేష్ నవరాత్రి ఉత్సవాలను,ప్రజలందరూ భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు సోదరి మహేందర్ యాదవ్, సామాజికవేత్త సీనియర్ బిజెపి నేత,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ సూచించారు. ఆదివారం సుల్తానాబాద్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి సౌదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తో కలిసి పర్యటించారు. గణేష్ నగర్, పూ సాల రోడ్డులోని కట్టే మిషన్, పూసాల గ్రామంలో గల మార్కండేయ దేవాలయంలోని వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నగర్ లో గణేశుని దేవాలయం కొరకు గుంట భూమిని అందిస్తానని సామాజికవేత్త సీనియర్ బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తెలపగా, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్లనాగరాజు, చిట్టవేణి సదయ్య, కోడూరి సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం ప్రారంభించిన సత్యనారాయణ



**సుల్తానాబాద్,ఆగస్టు 31(జనంసాక్షి) :** నూతనంగా నిర్మాణం చేసిన కేడీసీసీబీ బ్యాంకు ముందు ఆదివారం బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ ఏటీఎంను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారా యణ మాట్లాడుతూ నూతన ఏటీఎం ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెలవు దినాలలో కూడా ఏటీఎం సేవలు కొనసాగుతాయని తెలిపారు.రైతులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్యనారాయణ సూచించారు. ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ తో పాటు సీఈవో బూరుగు సంతోష్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడవ వార్డులో భారీ వినాయక మండపం విగ్రహం

**సుల్తానాబాద్,ఆగస్టు 31(జనంసాక్షి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ మున్సిపల్ మూడవ వార్డులో భారీ వినాయక మండపం తో పాటు విగ్రహం ఏర్పాటు చేశారు. ప్రగతి యూత్ సభ్యులు ఐక్యంగా ఉండి వినాయక మండపం వద్ద ఒకరినొకరు సన్మానాలు చేసుకొని తమ ఆత్మీయతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కందునూరి కుమార్ తో పాటు శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన అంతటి, మినుపాల



**సుల్తానాబాద్,ఆగస్టు31(జనంసాక్షి)** : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, పలు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో,సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ,పాల్గొన్నారు.

## వింత వ్యాధితో బాధపడుతున్న సంకీర్తనను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి,తాళ్లపల్లి మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్,ఆగస్టు 31(జనంసాక్షి) :** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాంటాల వీరన్న కుమార్తె, సంకీర్తన, ఈనెల 15 న,కరీంనగర్ లోని శ్రీ చైతన్య కళాశాలలో స్పృహ తప్పి పడిపోవడంతో, మెరుగైన వైద్యం కోసం, హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చేర్పించడం జరిగింది, పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న సంకీర్తనను, పరామర్శించి, కాంటాల వీరన్న కు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, నిమ్స్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు వీరన్నకి కొంత ఆర్థిక సాయం అందజేశారు . అన్ని విధాలుగా ఆదుకుంటామని, పార్టీ పరంగా, అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యాన్ని కల్పిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరాం పూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి ,తదితరులున్నారు.

## పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసిన పడాల అజయ్ గౌడ్



**సుల్తానాబాద్,ఆగస్టు 31(జనంసాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ వివిధ గ్రామాల వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, గొల్లపల్లి, నారాయణ రావు పల్లి, సాంబయ్యపల్లి, నీరుకుళ్ల చిన్న కల్వల గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. కుంకుమపూజా,కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పడాల అజయ్ మాట్లాడుతూ వినాయక చవితి అనేది మన సమాజానికి ఐక్యత, శాంతి, భక్తికి చిహ్నం. గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మన గ్రామాలు, కుటుంబాలు, యువతపై ఉండాలని ప్రార్థిస్తున్నాను. ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పండుగ మన అందరి సత్సంకల్పాలను నెరవేర్చాలని కోరుకుంటున్నాను. అన్ని గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీలు పడాల అజయ్ ని ఘనం గా సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు పన్నాల రాములు సింగిల్ విండో వైస్ చైర్మన్ ధీకొండ శ్రీనివాస్, డీసీఎంఎస్,మాజీ డైరెక్టర్ జానీ మాజీ సర్పంచ్లు బండారిరమేష్, రాజిరెడ్డి సత్యనారాయణ రావు విజేందర్, వీరగోని రమేష్ గౌడ్ ఉప సర్పంచ్లు గొల్లపల్లి రవి, కొమురయ్య, హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్, రాజు శ్రవణ్ ,రమేష్,పడాల రవీందర్,పొన్నం చంద్రయ్య, కాంగ్రెస్ యువనాయకులు దాసరి సతీష్,గ్రామ ప్రముఖులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ సూపర్ మార్కెట్ మొదటి వార్షికోత్సవం



**ముస్తాబాద్ ఆగస్టు 31 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం కేంద్రంలో శ్రీ బాలాజీ సూపర్ మార్కెట్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా లో పదిమంది విజేతలను ఎంపిక చేయడం జరిగింది, ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందించడం జరిగింది.మొదటి బహుమతి 30 గ్రామ్స్ సిల్వర్ విగ్రహం అనవేణి రాజు ముస్తాబాద్ మరియు రెండవ బహుమతి ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ ఎల్లం చిప్పలపల్లి,మూడవ బహుమతి డిన్నర్ సెట్ దుద్దేడా స్వామి, నాలుగవ బహుమతి గుండవేణి ఆంజనేయులు ముస్తాబాద్, అయిదవ బహుమతి సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి మోరాయిపల్లి,ఆరవ బహుమతి పప్పు పోతుగల్, ఏడవ బహుమతి పర్శరాములు గ్రామీణ బ్యాంకు ముస్తాబాద్, ఎనిమిదవ బహుమతి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ 2006-08 బ్యాచ్ ముస్తాబాద్, పదవ బహుమతి,హరిత బంధనకల్ లు గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యేళ్ళ బాల్ రెడ్డి, ఐఎంసీ చైర్మన్ తలారి రాణి నరసయ్య, సెస్ డైరెక్టర్ అంజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు అనిత, మాజీ ఎంపిటిసి లు గజ్జలరాజు, గుండెల్లి శ్రీను, మండల ఉపాధ్యక్షుడు కొమరన్న, యూత్ అధ్యక్షుడు రంజాన్ నరేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శీలం ప్రశాంత్,ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోవర్ధన్, గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు, దొనకుల కొండయ్య, కొప్పు రమేష్,మామిండ్ల ఆంజనేయులు,శ్రీకాంత్, మల్లేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంగం,ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

**గంభీరావుపేటఆగస్టు31( జనం సాక్షి):**గంభీరావుపేటమండలంలోని రెడ్డి సంగం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం రోజు,అత్యంత ఆధ్యాత్మిక, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా సంఘ సభ్యులు ప్రత్యేక శ్రద్ధతో మండపాన్ని అలంకరించారు. మామిడి తోరణాలు, అరటి ఆకులు, బంగారు రంగు డెకరేషన్ క్లాత్‌లతో దేవాలయ వాతావరణాన్ని తలపించేలా అందంగా తీర్చిదిద్దారు. మధ్యలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని, క్షేమసమృద్ధులు కలుగాలని కోరుకున్నారు. ఉత్సవ వేదికపై భక్తుల హర్షోల్లాసాలతో మంత్రోచ్చారణలు, మంగళహారతులు గంభీరంగా ప్రతిధ్వనించాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో పోచారం ప్రాజెక్టు మరమ్మతులు విజయవంతంగా పూర్తి




**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 31 జనం సాక్షి**...ఇటీవల కురిసిన భారీ వర్షాలు మరియు వరదల కారణంగా, ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన 103 ఏళ్ల చారిత్రాత్మక పోచారం ప్రాజెక్టుకు గణనీయమైన నష్టం కలిగింది.ఈ పరిస్థితిని అధిగమించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడి ంది.ఈ దెబ్బతిన్న ప్రాజెక్టు మరమ్మత్తులను ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో, సంబంధిత శాఖల సహకారంతో చాలా వేగంగా పూర్తిచేయిం చగలిగారు.ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తిగా సురక్షిత స్థితిలో ఉంది.ఇది ప్రజలకు ఎంతో భరోసా కలిగి స్తోంది.ఈ పునరుద్ధరణలో పాత్ర పోషించిన ప్రభుత్వ అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు.ముఖ్యంగా ఈ చర్యలకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క అందించిన మద్దతు అభినందనీయమని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ..ప్రాజెక్టు పరిస్థితిని దగ్గర నుంచి సమీక్షించి,అధికారులు తీసుకున్న చర్యలు ఎంతో పాజెక్టును తిరిగి సురక్షిత స్థితికి తీసుకురావడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలియజేశారు.

## 7వ వార్డు (దుర్గా కాలనీ)లోని సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**జమ్మికుంట, ఆగస్టు 31 (జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలోని 7వ వార్డు (దుర్గా కాలనీ)లో సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు ఆదివారం రోజున ఇంటింటి సర్వే నిర్వహించి వార్డులో నెలకొన్న పలు సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ 7వ వార్డు (దుర్గా కాలనీ) లో మున్సిపాలిటీ ఏర్పడి పది సంవత్సరాలు దాటినప్పటికీ దుర్గా కాలనీవాసులు దుర్గంధంలోనే మగ్గుతున్నారని రెండుసార్లు ఎలక్షన్లు జరిగి పాలకవర్గం, కౌన్సిలర్లు వచ్చినప్పటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని మారుమూల పాత తండాలనే తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ డ్రైనేజీ సౌకర్యం సరిగా లేక ఇళ్లలోకి మురుగు నీరు వచ్చి పందులు, కుక్కలు, దోమలు వస్తున్నాయని వీటి బారిన పడి కాలనీవాసులు, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు.అలాగే ఈ కాలనీలో నీటి నిల్వ ఉండడం వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని మున్సిపల్ అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ వార్డులో ఖాళీ స్థలం ఎక్కువగా ఉండడం వల్ల అందులో చెట్లు ఏపుగా పెరిగి మురికి నీరు చేరి దుర్గంధం వస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారుఅధికారులు స్పందించి ఈ వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలన్నింటిని పట్టించుకోని ప్రజల ఆరోగ్యం ప్రాణాలు కాపాడాలని కోరారు.కొంతమంది దగ్గర ఉన్నటువంటి ఇందిరమ్మ ప్రొసీడింగ్ కాపీలను మళ్లీ వెనక్కి తీసుకోవడం ఏంటి అని మళ్లీ రీసర్వే నిర్వహించి వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కరెంటు స్తంభాలు చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయి చెట్లు తీగల ఆనుకొని వర్షం వస్తే కరెంట్ షాక్ వచ్చే ప్రమాదాలు ఉన్నాయని వాటిని గుర్తించి విద్యుత్ అధికారులు సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరు కిషోర్, కుమార్, గేరే రాజకుమారి, కన్నం సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అన్న భాహు సాఠే సేవలు చిరస్మరణీయం మార్కెట్ కమిటీ చైర్మన్ సౌమ్య రమేష్



**బిచ్కుంద జుక్కల్ ఆగస్టు 31 (జనంసాక్షి)**జుక్కల్ మండలంలోని పెద్ద ఏడ్గి గ్రామంలో ఆదివారం నాడు లోక్ షాహిర్, సాహిత్య వేత్త అన్న భావు సాఠే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌమ్య రమేష్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. అణగారిన వర్గాలకోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నా భావు సాఠే అని కొనియాడారు. సమాజం కోసం ఆయన చేసిన మంచి పనులను గుర్తు చేశారు. అణగారిన వర్గాల సాహితీ చైతన్య దీప్తి మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా అటెగావ్ గ్రామంలో 1920 ఆగస్టు 1న జన్మించారని, మాతంగి కులానికి చెందిన ఆయన చిన్నప్పటినుండీ వివక్షకు గురయ్యారని పేర్కొన్నారు. మహారాష్ట్ర సమాజంలో మాతంగి కులనికి చెందిన వారని అంటరాని వారని పేదరికం అంటరానితనంతో బాల్యంలోనే ఎన్నో కష్టాలు పడిన అన్న భాహు సాఠే సంఘ సంస్కర్తగా తన గళాన్ని వినిపించాని పేర్కొన్నారు. అణగారిన జాతుల కోసం సహృదయంతో ఎన్నో రచనలు చేశారన్నారు. సాంఘిక సంస్కర్తగా రచయితగా, కార్మిక పక్షపాతిగా, గాయకుడిగా, ఉద్యమకారుడుగా అనేక పోరాటం చేశారని, బార్కిస్ట్, కమ్యూనిజం, అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రభావితం అయ్యారని చెప్పారు. అయన రాసిన 35 నవలలు అభ్యుదయ భావజాలంతో జానపద సామాజిక మాతంగి కులానికి చెందినా అన్నా బహు సాఠే "తమాషా" పేరుతో అనేక రచనలు, ప్రజావ్యతి రేఖ పోరాటాలు ఎప్పటికప్పుడు ఎండకట్టేవారన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు మారుతి మాట్లాడుతూ1940 నుండి 1950 వరకూ ఎన్నో ఉద్యమాలో క్రియా శీలక పాత్రా పోషించారని, రైతు కూలీలు, కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడరన్నారు. బడుగు బలహీనవర్గాలకు "యే అజది జుట్టి హై దేశ్ కి జనతా భూకీ హై" అనే నినాదం రష్యాను అమితంగా ఆకట్టుకుందన్నారు. గ్రామస్థులు మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ్, రాజు, బాలాజీ, జ్ఞానేశ్వర్, సురేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం విద్యార్థులకు బుక్స్ పంపిణీ



**కమ్మర్పల్లి31ఆగస్టు(జనంసాక్షి)** స్నేహితుడి జ్ఞాపకార్థం విద్యార్థులకు బుక్స్ పెన్నులు పండ్లు పంపిణీ. మం డల కేంద్రానికి చెందిన సంకేట రవి బైక్ ప్రమాదంలో ఒక సంవత్సరం క్రితం మరణిం చాడు.ఆయన జ్ఞాప కార్థం 2016 -17 పదవ తరగతి స్నేహితులు, బంధుమిత్రులు ఆది వారం రోజున మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యా ర్థులకు నోట్ బుక్స్,పెన్నులు,పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వేముల సాయి రెడ్డి,జైడి బాలకృష్ణ,కొమ్ముల మైపాల్,బద్దం రాజేష్, జడల జితేందర్,జడల మణికంఠ, అఖిల్, అతని బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**ముస్తాబాద్ ఆగస్టు 31( జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యేళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దె చోర్ అనే నినాదంతో రాహుల్ గాంధీ బీహార్ లో పెద్ద ఎత్తున దేశ ప్రజల సహకారంతో యాత్ర చేపడుతుంటే ఆ యాత్రకు బ్రహ్మరథం పడుతూ యావత్ దేశం రాహుల్ గాంధీ బాటలో నడుస్తుంది అని వీరిని ఎలా అయినా ఆపాలి అని కుట్ర పన్ని మా నాయకుడు అనని మాటలను అన్నాడు అంటూ సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు పెడుతూ వాట్సప్ యూనివర్సిటీ బ్యాచ్ శునకానందం పొందుతున్నారు అన్నారు ఈ బిజెపి నాయకులు ఇప్పటికైనా మారాలి బుద్ధి తెచ్చుకోవాలి దేశం యొక్క అభివృద్ధి గురించి ఆలోచించాలి కానీ వీళ్లు ఓట్ల చోరీతో ఎలా గెలవాలనే ఆలోచన తప్ప మతాల మధ్య ఎలా చిచ్చు పెట్టాలి అని ఆలోచన తప్ప ఇంకేం లేదు వీళ్ళకు అని మండిపడ్డారు ఈ బీజేపీ బీఆర్ఎస్ బంధం మొన్నటికి మొన్న వరదల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడే క్రమంలో యావత్ జిల్లా యంత్రాంగం కేకే మహేందర్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పనిచేసినారు,కానీ ఎవరిని అభినందించలేదు బండి సంజయ్ కేటీఆర్ మాత్రం కలుసుకొని అభినందించుకున్నారు, మీ చీకటి ఒప్పందాలు బయటపడ్డాయి అన్నారు అలాగే రాష్ట్రంలో యూరియా కొరత ఉంది అంటూ కేటీఆర్ చేస్తున్న నినాదాలు చూసి చిన్న పిల్లవాడు కూడా నవ్వుకుంటున్నాడు ఎందుకంటే యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంది లెక్కలతో సహా మా వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన కూడా కేటీఆర్ కు ఇంగిత జ్ఞానం లేకుండా రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడడం నిజంగా సిగ్గుచేటు అన్నారు తలకాయ లేని కేటీఆర్ మాటలు పట్టుకోకండి రైతులారా రానున్న రెండు మూడు రోజుల్లో రాష్ట్రానికి యూరియా వస్తుంది అలాగే మన మండలానికి ఐదు లోడ్ ల యూరియా రాబోతుంది ఎవ్వరు అధైర్య పడవద్దు ప్రతి ఒక్కరికి యూరియా అందిస్తున్నాం అలాగే కేంద్రం నుండి మనకు రావాల్సిన యూరియా కోటాను కూడా రప్పిస్తున్నాం అన్నారు రైతన్నలు మీరు కూడా ఆలోచించండి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కేవలం వ్యవసాయంపైనే లక్ష కోట్ల వరకు ఖర్చుపెట్టిన ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా కావచ్చు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణాలు మాఫీ కావచ్చు మరియు ఇతర సబ్సిడీ ల ద్వారా వ్యవసాయ పనిముట్లు కావచ్చు రైతు బీమా కావచ్చు ప్రతిదీ మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తూ రైతులను కడుపులో పెట్టి చూసుకుంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు జిల్లా నాయకులు విద్యార్థి విభాగం యూత్ విభాగం మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2 తేదీన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కార్యకర్తల సమావేశం



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 31 జనం సాక్షి**...స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యం లో నాగిరెడ్డిపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కార్యకర్తల సమ్మేళనం సెప్టెంబర్ రెండవ తేదీన మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందనీ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య పేర్కొన్నారు.ఇట్టి సమావేశానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు నల్లమడుగు సురేందర్,జనార్ధన్ గౌడ్, ఎల్లారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి హాజరు కానున్నారు. కావున మండలంలోని ఆయా గ్రామాల కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.మధ్యాహ్నం భోజనం సదుపా యం కలదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంగలి యాదగిరి,మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ వంశీకృష్ణ గౌడ్, నాయకులు సంతోష్ గౌడ్, రాజిరెడ్డి,మోతే శ్రీనివాస్, దుర్గారెడ్డి,పుప్పాల నారాయణ,హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కాంతరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి



**జమ్మికుంట, ఆగస్టు 31 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణం లోని వర్తక సంఘం హాల్లో జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక ఉమ్మడి మండలాలకు చెందిన 30 మంది న్యాయవాదులు అందరూ కలిసి సమావేశం నిర్వహించి జమ్మికుంటలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టును నెలకొల్పాలని ఏకాభిప్రాయంతో తీర్మానం చేశారు. ఇప్పుడు ఉన్న హుజురాబాద్ కోర్టులో దాదాపు 75% కేసులు జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలతో కలుపుకొని సివిల్, క్రిమినల్ 4000 వెయ్యిలు విచారణలో ఉన్నాయని అవి ఈ మూడు మండలాలకు చెందినవేనని వారు ఈ సందర్భంగా తెలిపారు. హుజురాబాద్ కోర్టు దూరంగా ఉండడంతో రవాణా సౌకర్యం సరిగా లేక వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ మూడు మండలాల కక్షిదారులు కోర్టుకు వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని ఒకానొక సమయంలో కేసులకు హాజరు కాలేకపోతున్నారని అలా హాజరు కాకపోవడంతో కేసులు డిస్మిస్ అవుతున్నాయని కక్షి దారులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే హుజురాబాద్ కోర్టులో 75% ఈ ప్రాంతానికి చెందిన కేసులే ఉన్నాయి కనుక జమ్మికుంట పట్టణంలో తక్షణమే మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ఉమ్మడి మండలాల న్యాయవాదులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీని కొరకు కోర్టు సాధన సమితి అడహాక్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం జమ్మికుంట సీనియర్ న్యాయవాది శేషాల సారంగపాణి అకాల మరణం గుర్తుచేసుకొని వారి ఆత్మ శాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జమ్మికుంట కోర్టు సాధన సమితి అడ హక్ కమిటీ వేశారు:ఇందులో కమిటీ సభ్యులుగా ఏబూసి లింగారెడ్డి,పొట్లపల్లి శ్రీధర్ బాబు, మొలుగూరి సదయ్య, నూతల శ్రీనివాస్, రావికంటిమధుబాబు, పిట్టల రాజేష్, అప్పని రాజు, మ్యాదరి పద్మలత, జోష్న, దేవి,అడ్వైజరీ కమిటీ సభ్యులుగా వంగల పవన్ కుమార్,కడార్ల సాంబమూర్తి, కనకం తిరుపతి ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్ కుమార్, ఏబూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ, కడార్ల సాంబమూర్తి, మొలుగూరి సదయ్య, నూతల శ్రీనివాస్, కనకం తిరుపతి, రావికంటి మధుబాబు, మొలుగూరి అబ్బరవేణి రాజు, వంశీకృష్ణ గూడెపు, యంగల లింగమూర్తి, అప్పని వరప్రసాద్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో

### ముంపు నివారణ చర్యలు చేపట్టాలని వినతి



**బోధన్, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంలోని కల్దుర్కి, సిద్దాపూర్, ఖండ్ గావ్, కొప్పర్గ, హంగర్గ గ్రామాలలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో దెబ్బతిన్న పంటలను ఇండ్లను సర్వే నిర్వహించి నష్ట అంచనా నివేదికలను అందించాలని ఆదివారం టీపీసీసీ డెలిగేట్ గంగాశంకరా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పర్యటించి అధికారులకు విన్నవించారు. ఈ మేరకు ముంపు గ్రామాలలో తాగునీటి వసతి, విద్యుత్ నియంత్రికల మరమ్మత్తులు, గ్రామాల్లో ఫైరింజన్, నీటి ట్యాంకులతో గ్రామాలను శుద్ధి చేయాలని కోరారు. ఆయనతో పాటు నాయకులు సంజీవ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, నాయకులు ఉన్నారు.

## విద్యాలయ అభివృద్ధికి ఎనలేని కృషి



**చొప్పదండి, ఆగస్టు 31 (జనం సాక్షి):** చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయ అభివృద్ధికి ప్రిన్సిపల్ మంగతాయారు ఎనలేని కృషి చేశారని మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఇప్పనపెల్లి సాంబయ్య పేర్కొన్నారు. ఆదివారం విద్యాలయ ఆవరణలో ప్రిన్సిపల్ మంగతాయారుకు ఏర్పాటు చేసిన పదవీ విరమణ వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ గా పదేళ్లకు పైగా విధులు నిర్వహించి దేశానికి ఆదర్శంగా విద్యాలయమును నిలిపిన ఘనత ప్రిన్సిపాల్ కు దక్కుతుందని అన్నారు. విధినిర్వహణలో పదవీ విరమణ పొందుతున్న ప్రిన్సిపాల్ మంగతాయారుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ప్రిన్సిపల్ మంగతాయారు రాయుడు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని ఆదుకున్న యువ నాయకుడు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 31 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో జూకంటి మల్లేష్ కుటుంబాన్ని బీర్కూర్ మండల కాంగ్రెస్ యువ నాయకుడు మియాపూర్ శశికాంత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించి ఆదివారం ఆదుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీర్కూర్ గ్రామానికి చెందిన జూకంటి మల్లేష్ కుమారుడు క్రాంతి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని, దీంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో బీర్కూర్ గ్రామానికి చెందిన మిత్రులందరూ కలిసి ఆదివారం 46 వేల 300 రూపాయలను జూకంటి మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. అదేవిదంగా బీర్కూర్ గ్రామంలో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇబ్బందుల్లో ఉన్న వారికి మా గ్రామ యువకుల తరపున సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరిమె రఘు, వేమూరి శిరీష్ కుమార్ (నాని), మంగలి రాజు, కుర్రి క్రిష్ణ, ఆరె శివాజీరావు, యాట వీరేశం, బొగుడమిది సాయి, అరిగే ధర్మ లింగం, భూమయ్య, మేఘనాథ్, చింటూ, ప్రశాంత్, అజీమ్, రాజు, అనిల్, ఖాలెత్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి జిల్లా అధ్యక్షున్ని కలిసిన ఎడపల్లి నాయకులు

ఎడపల్లి, ఆగస్టు 31 ( జనంసాక్షి ) : భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారిని ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఎడపల్లి మండల బిజెపి నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచంధర్ (అన్నా సేట్), బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, కందగట్ల కిషోర్ కుమార్, ప్యాట గంగాధర్ తదితరులు ఉన్నారు.



## దాందగారి రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ముస్తాబాద్ ఆగస్టు 31 ( జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం తెర్లు మద్ది గ్రామానికి చెందిన దాందగారి రమేష్, అనారోగ్యంతో చనిపోవడంతో కుటుంబాన్ని పరామర్శించి ముదిజ్ సంఘం మండల అధ్యక్షులు పిట్ల విట్టల్ ఆ కుటుంబానికి 5000 రూ. మృతిని భార్య బాల్ లక్ష్మి కి అందించారు. ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు అతని తల్లిదండ్రులు ఇద్దరు కూడా పక్షవాతం వచ్చి అనారోగ్య స్థితిలో మంచంపై ఉన్నారు వీరి కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో వారి ఆర్థిక పరిస్థితి కూడా బాగాలేదు. ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించి ఆ యొక్క కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం కోరినట్లు తెలిపారు. ఆయన వెంట కంచెం నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ కదిరే భూమయ్య, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి జింక పవన్, మొదట సంఘం నాయకులు పాల్గొన్నారు

## హంగర్గ గ్రామంలో

## వరద బాధితులను పరామర్శించిన బీజేపీ నాయకులు



**బోధన్, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంలోని హంగర్గ గ్రామంలో గత నాలుగు రోజుల నుండి శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్ తో మునిగిపోయిన పంట పొలాలను, ఇండ్లను ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోధన్ నియోజకవర్గంలో హంగర్గ గ్రామంతో పాటు పలు గ్రామాల పంటలు మునిగిపోయి 20 వేల ఎకరాలు నష్టపోయాయని వారిని ఎకరానికి 35 వేలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఒక్క సంవత్సరమే కాకుండా గత 6 సంవత్సరాల నుండి సొయా, వరి, తంబాకు, ప్రతీసారి శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్ తో పంటలు పూర్తిగా నష్టపోతున్నాయని దీనికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అంతే కాకుండా ఇప్పుడు అసెంబ్లీ జరుగుతుందని ఉమ్మడి జిల్లాలో గల ఎమ్మెల్యేలు తమ గళం అసెంబ్లీలో ఎత్తాలని పంట నష్ట పరిహారం చెల్లించాలని గట్టిగ మాట్లాడాలన్నారు. ఇంత నష్ట పోయిన ఈ సారి నష్ట పరిహారం రాకపోతే ఇంకెప్పుడు రాదని రైతుల తరపున బీజేపీ పార్టీ ఎప్పుడు పోరాడుతుందన్నారు. నష్ట పరిహారం రాకపోతే పార్టీలకు అతీతంగా పోరాడడానికి ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సిబ్బందికి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎప్పటికి అప్పుడు అవసరం అయినా మందులు ప్రజలకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల బిజెపి అధ్యక్షులు సిర్ప సుదర్శన్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కూరెళ్ల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శులు జంగం వెంకటేష్, దొనకంటి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు రాజురె మనోహర్, బీజేపీ సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, రైతులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన

### బోధన్ బీఆర్ఎస్ నాయకులు

**బోధన్, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి విడుదల, శ్రీరామ్ సాగర్ బ్యాక్ వాటర్ వల్ల నష్టపోయిన పంట పొలాలను ఆదివారం బోధన్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు గిర్దవర్ గంగారెడ్డి ఆధ్వర్యంలో పొలాలను పరిశీలించారు. భారీ వర్షాల మూలంగా ముంపుకు గురైన బోధన్ మండలంలోని హంగర్గ, కొప్పర్గ, బిక్నెల్లి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి మాట్లాడుతూ, నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వాలు ఎగరానికి నలభై వేలు ఇచ్చి రైతులు ఆదుకోవాలన్నారు. అదేవిధంగా మినీ హెల్త్ క్యాంపు, బ్లీచింగ్ పౌడర్ మరియు ఫైర్ ఇంజన్లతో గ్రామాన్ని శుద్ధి చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో సబ్ కలెక్టర్ గ్రామాలను సందర్శించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ కుమార్, తోట శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షులు గణేష్ పటేల్, మాజీ సర్పంచ్ సాయి రెడ్డి, ఖలీల్ పటేల్, మాజీ ఎంపీపీ దండు పేరయ్య, ఎంపిటిసి రామయ్య, రాములు, కపిల్, శ్యామ్ రావ్, రైతులు పాల్గొన్నారు.



## పోతన కాలనిలో ఆటో బోల్తా పలువురి చిన్నారులకు గాయాలు



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 31 (జనంసాక్షి)** : పోతన కాలని చౌరస్తాలో ఆదివారం ఆటో ట్రాలీ బోల్తా పడడంతో పలువురి చిన్నారులకు గాయాలు అయ్యాయి. సంఘటనకు సంబం ధించి పూర్తి వివరాల ప్రకారం పోతన కాలనిలో కొంత మంది విద్యార్థులు కలిసి శివశక్తి యూత్ పేరుతో గణపతిని నెలకొల్పి నవరాత్రోత్సవాలు జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సెలవు దినం కావటంతో విద్యార్థులందరు సరదగా కాలనిలోని అబ్దుల్ కలాం క్రీడా మైదానంలో క్రికెట్ ఆడుకున్నారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులందరు ఒక ట్రాలీలో పోతన కాలనికి వెళ్తు గెలిచామనే ఉత్సహంతో చౌరస్తాలో ట్రాలీ గుండ్రంగా తిప్పుతు చిన్నారులు కేరింతలు కొట్టారు. దీంతో ఆటో ట్రాలీ ఆదుపు తప్పి బోల్తా పడటంతో ఒక చిన్నారికి చేయి విరుగగా పలువురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. వీరందరిని వెంటనే గోదావరిఖని సింగరేణి, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి చికిత్స చేయిస్తున్నారు.

## అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ పోరాటానికి ఘన విజయం



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 31 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో జూలై 23 నుంచి సెప్టెంబర్ 17 వరకు అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) చేపట్టిన ఆందోళనల ఫలితంగా, కోల్ ఇండియా కాంట్రాక్ట్ కార్మికుల కోసం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్లు బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపినట్లు బీఎంఎస్ నాయకులు పి. మాధవ నాయక్, టీఎస్. పవన్ కుమార్, యాదగిరి సత్తయ్య, అప్పాని శ్రీనివాస్, బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి తెలిపారు. జూలై 31, 2025న జరిగిన 481వ కోల్ ఇండియా బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో, చట్టబద్ధమైన నిబంధనలు, ఇప్పటికే ఉన్న ప్రయోజనాలతోపాటు కాంట్రాక్ట్ కార్మికులకు అదనపు లాభాలు కల్పించేందుకు ఆమోదం లభించిందని తెలిపారు. కోల్ ఇండియా బోర్డు తీసుకున్న నిర్ణయాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన, కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేక శిబిరాల ద్వారా కింది బీమా పథకాలలో నమోదు చేయడానికి చర్యలు చేపట్టడం, ప్రధాని జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాని సురక్ష బీమా యోజన, ఇండియా పోస్ట్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, క్వార్టర్స్ / గృహ సౌకర్యం, మూడు సంవత్సరాలలోపు కాంట్రాక్టులకు: అవసరమైతే కాంట్రాక్టర్ల కార్మికుల కోసం శిబిరాలు నిర్మించడానికి స్థలాన్ని సంస్థలు అందజేస్తాయని తెలిపారు. విద్యా సౌకర్యం సీఐఎల్/ అనుబంధ సంస్థల సంస్థలలో కనీసం ఒక సంవత్సరం పాటు పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికుల పిల్లలకు సీఎంపీఎఫ్/ఈపీఎఫ్ ఖాతా ద్వారా నిర్ధారించబడుతుందన్నారు తదితర సమస్యలను పరిష్కరించేలా బీఎంఎస్ కృషి చేస్తోందని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో అమలులోకి వచ్చిన ఈ నిర్ణయాలను సింగరేణిలో కూడా తక్షణమే అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**గంభీరావుపేట ఆగస్టు 31 (జనం సాక్షి):**గంబీరావుపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో నిన్న కొంత మంది బిజెపి నాయకులు , రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దహనం చేసిన కార్యక్రమానికి నిరసనగా ఆదివారం రోజు గంభీరావుపేట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి హాజరైనారు, సందర్భంగా మాట్లాడుతు మా నాయకులు రాహుల్ గాంధీ ఓట్ చోర్ గద్దె చోర్ అనే నినాదంతో రాహుల్ గాంధీ , బీహార్ లో పెద్ద ఎత్తున దేశ ప్రజల సహకారంతో యాత్ర చేపడుతుంటే ఆ యాత్రకు బ్రహ్మరథం పడుతూ యావత్ దేశం రాహుల్ గాంధీ , బాటలో నడుస్తుంది దేశం యొక్క అభివృద్ధి గురించి ఆలోచించాలి పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా కావచ్చు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణాలు మాఫీ కావచ్చు మరియు ఇతర సబ్సిడీ ల ద్వారా వ్యవసాయ పనిముట్లు కావచ్చు రైతు బీమా కావచ్చు ప్రతిదీ మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తూ రైతులను కడుపులో పెట్టి చూసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ ప్రభాకర్ ,,పాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి, పార్టీ సోషల్ మీడియా శంకర్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ ,వెంకన్న, మల్లయ్య, ప్రవీణ్, రాజు గౌడ్, నరసింహులు, నాంపల్లి కుమార్, గణేష్ రాజిరెడ్డి మహేష్ తొ పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తాకి కరెంట్ పెయింటర్ మృతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 31 (జనం సాక్షి) :**నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారడంతో భారీ ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ఇళ్ల మీద నుంచి కరెంట్ తీగలు వెళ్తుండటంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిజామాబాద్ నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సీతారాం నగర్ కాలనీలో ఓ పెయింటర్ విద్యుత్ షాక్తో మృతి చెందాడు. ఈ ఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. కాలనీలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఆ పనులు కొనసాగుతుండగా మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన నాందేవ్ (45) ఆ ఇంటికి పెయింటింగ్ వేయడానికి వచ్చాడు. అయితే ఇంటిపైన విద్యుత్ తీగలు ఉన్నాయి. నాందేవ్ ప్రమాదవశాత్తు వాటికి తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై గంగాధర్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



## అరేంద, మల్లారం గ్రామ రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలి

మంథని, (జనంసాక్షి) : పెద్దపెల్లి జిల్లా మంథని మండలం మల్లారం గ్రామంలో అన్నారం బ్యారేజ్ మంపు బాధిత రైతులను మంథని మండల బీజేపీ అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కలిసి నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత టిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో అన్నారం బ్యాక్ వాటర్ అడ్డుగా అరేంద , మల్లారం గ్రామంలో కరకట్ట నిర్మించడం జరిగిందని ఈ కరకట్ట వల్ల మల్లారం గ్రామంలో దాదాపు 380 ఎకరాల పంట పొలాలు ప్రతి సంవత్సరం ముంపుకు గురవుతున్నాయని అన్నారు. గోదారి ముంపుకు గురైన ఈ పంట పొలాలకు ఎకరానికి 25 వేల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, అలాగే అరేంద, మల్లారం గ్రామ రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తోట మధుకర్, మండల ప్రధాన కార్యదర్శులు బుడిదా రాజు, కోడరి దేవేందర్ మండల ఉపాధ్యక్షులు పత్తి మహేందర్ రెడ్డి, చిట్యాల స్వరూప, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎల్కా సదానందం, యువ మోర్చా అధ్యక్షుడు తోటపల్లి లక్ష్మణ్, ఎస్టి మోర్చా అధ్యక్షుడు సేనవేని సునీల్, మండల కార్యదర్శిలు కాపురం చంద్రశేఖర్, బూడిద బొంతల రమేష్ మల్లారంగ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన సాయిలును సన్మానించిన నాయకులు

**ఎడపల్లి, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన పాముల సాయిలు జిల్లా పంచాయతీరాజ్ శాఖలో అటెండర్ గా ఆదివారం పదవి విరమణ చెందగా ఎడపల్లి గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయుడు, టిఎల్ఎఫ్ అధ్యక్షులు డల్లా సురేష్ మాదిగ, ఎంఐఎం ఎడపల్లి మండల అధ్యక్షులు రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్కూర్ గంగాధర్, ఆరె రాజు తదితరులు ఉన్నారు. ఉద్యోగరిత్యా ఇప్పటివరకు బీజీగా ఉన్నా ఇప్పటికైనా కుటుంబ సభ్యులతో సంతోషంగా విశ్రాంత జీవితం గడపాలని కోరారు.



## యువత సేవ భావాన్ని అలవర్చుకోవాలి

### వినాయక మండపాల వద్ద మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ ఆగస్టు31 (జనం సాక్షి):**యువత సేవా భావాన్ని అలవర్చుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని ఇటిక్యాల్ యువజన, కుల సంఘాలు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేసి మండపం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన జీవన్ రెడ్డి "గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సౌఖ్యం, అభివృద్ధి, శాంతి నెలకొనాలి" అని ఆకాంక్షించారు. యువజన సంఘాలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ముందుండి పనిచేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు.సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో యువత శ్రద్ధ చూపడం అవసరమని చెప్పారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు బాపురపు నరసయ్య, కొమ్ముల ఆదిరెడ్డి,బొడ్గం అంజిరెడ్డి, కడుకుంట్ల నరేష్, కొత్తపెల్లి గోపాల్,సామల్ల వేణు,వాసం దిలీప్,దువ్వక రాజారెడ్డి,గుండేటి ఆనందం,కాశవేణి రాజేష్, యువజన, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవానీపేట్ లో పూజలు నిర్వహించిన ఇందిరమ్మ లబ్ధిదారులు



**బోధన్, ఆగస్టు 31 ( జనంసాక్షి )** : బోధన్ మండలం భవానీపేట్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ఆయన సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటూ గణేష్ మండపం వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యగ్నేష్, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్**

మంథని, (జనంసాక్షి) :
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమాన్ పూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా కార్యకర్తలు నాయకులు, కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని నాగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ..నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కేసీఆర్ సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజలకు అందుతున్నాయని, కొత్తగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందేమీ లేదని అన్నారు. నాగారం నుండి గుట్ట పొలాలలకు ( రంగపూర్ ) కు వెళ్లే దారి కొంతమేరకు పనులు జరిగిన, చినుకులు పడితే ఇబ్బంది గా మారుతుండడం తో మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ ఆధ్వర్యంలో బురదపై నాట్లు వేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, కమాన్ పూర్ మాజీ వైస్ ఎంపిపిలు ఉప్పరి శ్రీనివాస్, కొట్టె భూమయ్య, కమాన్ పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్లు పోల్దాసరి సాయికుమార్, జాబు సతీష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొయ్యడ రవి, ఎద్దు రాజయ్య, నాగారం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఇట్టవేన రవి, బిఆర్ఎస్ నాయకులు పెండ్లి నారాయణ, పంతకాని రవి, పల్లె నారాయణ, నడిగొట్టు సంపత్, బొడ్డుపల్లి సతీష్, సాగి ఉపేందర్ రావు, గుర్రం శంకర్, కొండిల్ల ఓదెలు, ఉడిద శ్రీకాంత్, మాడిశెట్టి రాయమల్లు, బాలకృష్ణ కొయ్యడకుమార్, కొండిల్ల అనిల్, ఆకనపల్లి సుధాకర్, పొట్ల శంకర్, దబ్బేట రాజయ్య లు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందించిన లయన్స్ ప్రతినిధులు

బోధన్, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :



సాలూర మండలంలోని ముంపు గ్రామాలలో నష్టపోయిన వరద బాధితులకు ఆదివారం లయన్స్ ప్రతినిధులు నిత్యాసర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సాలూర మండల అధ్యక్షులు మందర్న రవి, ఇల్తెపు శంకర్, లయన్స్ ప్రతినిధులు పోలవరపు బసవేశ్వర్ రావు, బిఆర్ చక్రవర్తి, కాంగ్రెస్ నాయకులు, వరద బాధితులు ఉన్నారు.

## నగేష్ బాబు నేటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడు

**మండల విద్యాధికారి నాగయ్య**

బోధన్, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :



ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న పరుచూరి నగేష్ బాబు నేటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడని బోధన్ మండల విద్యాధికారి నాగయ్య అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఏఆర్ గార్డెన్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసి) గణిత ఉపాధ్యాయులు పరుచూరి నగేష్ బాబు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగేష్ బాబు పనిపట్ల నిబద్ధతగల వ్యక్తి అని, క్రమశిక్షణకు మారుపేరని పేర్కొన్నారు. ఏనాడు కూడా ఆయన సమయపాలన విస్మరించకుండా విధులకు ఖచ్చితంగా హాజరయ్యేవారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జేసీ హైస్కూల్ హెచ్ఎం బాలచంద్రం, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ కుమార్, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు ఎంబెల్లి శంకర్, మోహన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకృష్ణ, జేసీ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మతిభ్రమించినట్లు మాట్లాడుతున్న పుట్ట మధు..!

**విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**

మంథని, (జనంసాక్షి) :
సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలతో పుట్ట మధు ఫ్రస్టేషన్ కు లోనై, మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నాడని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ విమర్శించారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట క్రాస్ రోడ్డు లోని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని ప్రాంతంలో కట్టిన మూడు బ్యారేజీలతో రైతులకు ఎలాంటి మేలు జరగలేదని అన్నారు. బ్యారేజీల నిర్మాణంతో భారీ వర్షాలు, వరదల వల్ల వరద పోటు కమ్మి బ్యాక్ వాటర్ తో పంట పొలాలు మునిగిపోతున్నాయని దీనికి కారణం మీరు కాదా..? అని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రోజుకు 20 గంటలు



పైగా పనిచేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ఉన్నత స్థానంలో నిలుపాలనే ఆకాంక్షతో ముందుకు సాగుతున్న మంత్రి శ్రీధర్ బాబుపై పుట్ట మధు ఇకనైనా చౌకబారు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపు, తీగల సమ్మయ్య, చిందం మహేష్, కాటం సత్యం, ఎరుకల బాబురావు, కెక్కర్ల స్వరూప, పుల్లెల కొమరయ్య, పుల్లెల సతీష్, కలవేన శ్రీకాంత్, మాటేటి రవి, శ్రీధర్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ ఆధ్వర్యంలో "మారం స్వదేశ్ కుమార్ రిటైర్మెంట్ వేడుక"

**తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్**

కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 31 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్ అధ్యక్షతన, తన అన్న మారం స్వదేశ్ కుమార్ ఉపాధ్యాయ వృత్తిలో 40 సంవత్సరములు సుదీర్ఘమైన సేవలు అందించి ఆదివారం రోజు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో సంఘం కరీంనగర్ జిల్లా తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ మాట్లాడుతూ ఆదివారం రోజు పదవి విరమణ పొందిన సహోద్యోగులందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. నా కుటుంబ నేపథ్యం, అన్నదమ్ముల అనుబంధం నాకెప్పుడూ ప్రేరణగా నిలిచాయని, ముఖ్యంగా మా అన్న స్వదేశ్ కుమార్, ఒక గొప్ప ప్రభుత్వ ఉపాధ్యాయుడని నా అన్నగానే కాకుండా నాకు గురువుగా, ఆత్మీయ బంధువుగా, మార్గదర్శిగా ఉన్నారని తెలిపారు. మనం దాచుకున్న డబ్బులు సకాలంలో రాకపోవడం, వాటి కోసం ధర్నాలు చేయ వలసిన పరిస్థితులు రావడం చాలా దురదృష్టకరమని, తెలంగాణ వచ్చాకా కూడా ఉద్యోగుల బతుకులు ఇంత ఇబ్బందు లకు



గురవ్వడం బాధాకరమన్నారు. పదవి విరమణ పొందుతున్న సహచర ఉద్యోగులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంపూడి శంకర్, కార్యదర్శి సత్యనారాయణ, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కార్యదర్శి సుదర్శన్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, సర్దార్ హర్విందర్ సింగ్, ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, మహేష్, అజ్జురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ 42 శాతం ప్రవేశ పెట్టినందుకు చాలా సంతోషంగా ఉంది

**మాజీ బిసి సెల్ అధ్యక్షులు మునిగంటి సంతోష్**

సైదాపూర్ ఆగస్టు 31( జనం సాక్షి)
రిజర్వేషన్ ల అమలుకోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టిన హుస్నాబాద్ , ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టినందుకు సైదాపూర్ మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షులు మునిగంటి సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం రోజున విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణంగా స్వాగతించాలని ఆయన ఆకాంక్షించారు.అన్ని రకాలుగా సాంకేతిక, న్యాయ,రాజకీయ అంశాలన్నీ పరిగణలోకి తీస్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఏకగ్రీవంగా బిల్లు చేయడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.బిల్లు కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు,మంత్రి వర్గ ఉప సంఘానికి బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.బిసి వాటా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని మొదటి నుంచి ఆకాంక్షిస్తున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణ లో నెరవేర బోతున్నాయని ఇది మంచి పరిణామమని ఆయన అన్నారు..ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సారధ్యంలో ఈ బిసి రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలు అయ్యేలా తెలంగాణ నుంచే అడుగులు పడతాయని అన్నారు. ఇది దేశవ్యాప్తంగా అమలు అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.సదరు బిల్లు ప్రవేశ పెట్టే అవకాశం హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కు దక్కినందుకు గాను ఓటు వేసి గెలిపించిన హుస్నాబాద్ ప్రజానికానికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు.. తెలిపారు.



# అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా లింగార్చన

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ..



**కరీంనగర్, ఆగస్టు 31 (జనంసాక్షి) :** లింగార్చన నిర్వహణ ద్వారా సకల దోషాల నివారణతో పాటు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి వారి పరివారంతో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ బాలిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి గణపతి మండపంలో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రోత్సవాలు పురస్కరించుకొని నిర్వహించినటువంటి శ్రీ మహాలింగార్చన కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలనతో పూజా కార్యక్రమాన్ని వేదమంత్రాలు మధ్య శోభయమానంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహాన్ని నింపుతాయని, సమాజానికి నూతన శోభ వస్తుందని తెలుపుతూ నవరాత్రి ఉత్సవాలలో గణపతికి విశేషమైనటువంటి పూజా కార్యక్రమాలను విశేష సంఖ్యలో నిర్వహించడం జరుగుతుందని పూజా కార్యక్రమాలలో భాగంగా స్వామివారికి అత్యంత ఇష్టమైనటువంటి లింగార్చన కార్యక్రమాన్ని దక్షిణ కాశి వేములవాడ రుత్వీకులచే చాలా వైభవ్వేతంగా నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. లింగార్చన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా స్వామివారి ఆశీస్సులతో చాలా గొప్పగా రెట్టింపైన ఆనందోత్సవాల మధ్య వేడుకగా సాంప్రదాయంగా కార్యక్రమాన్ని నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. మట్టితో తయారు చేసినటువంటి 108 లింగాలకు ప్రాణ ప్రతిష్ట చేసి వివిధ ద్రవ్యాలతో, ఫలాలతో, పూలతో, ఫలపంచామృతాలతో ఘనంగా అభిషేకాన్ని నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో, దండలతో అలంకరించి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజలో భాగంగా సుమారు 30 పైగా నైవేద్యాలను స్వామివారికి మహా నైవేద్యంగా సమర్పించడం జరిగిందని వేడుకలలో భాగంగా రిత్వికులు విద్యార్థులందరిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ బ్యాంక్ భారీ దొంగతనం

క్యాషియర్ నరిగె రవీందర్ ఖాతాలో ఆడిట్ నిర్వహించగా భారీగా అనుమానాస్పద డిపాజిట్లు ఉన్నట్టు తేలిందన్నారు.ప్రధాన నిందితుడు నరిగె రవీందర్ (క్యాషియర్)ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఆయన చెప్పిన ప్రకారం అక్టోబర్ 2024కు ముందే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో రూ.40లక్షలు పోగొట్టుకున్నాడు. తన నష్టాన్ని పూడ్చుకోవడం కోసం, మరింత బెట్టింగ్ కొనసాగించడానికి బ్రాంచ్ మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కాకుల సందీప్‌తో కలిసి మోసానికి పాల్పడ్డాడు. బ్యాంక్ కరెన్సీ ఛెస్ట్ తాళం మేనేజర్,క్యాషియర్ సంయుక్త ఆధీనంలో ఉండేదన్నారు.మేనేజర్ వెన్నపురెడ్డి మనోహర్ తన తాళాన్ని క్యాషియర్‌కు ఇచ్చాడన్నారు.దాన్ని ఉపయోగించుకుని క్యాషియర్ నరిగె రవీందర్, మేనేజర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి సహకారంతో బంగారం,నగదు దొంగిలించేందుకు పథకం రచించాడని పేర్కొన్నారు. అక్టోబర్ 2024 నుండి తరచూ గోల్డ్‌లోన్ చెస్ట్ నుండి బంగారం తీసి, తన స్నేహితులు కొంగొండి బీరష్ (సేల్స్ మేనేజర్, ఎస్‌బీఎఫ్‌సీ మంచిర్యాల), కొడాటి రాజశేఖర్ (కస్టమర్ రిలేషన్ మేనేజర్, ఎస్‌బీఎఫ్‌సీ మంచిర్యాల), బొల్లి కిషన్ (సేల్స్ ఆఫీసర్, ఎస్‌బీఎఫ్‌సీ మంచిర్యాల్)కు అప్పగించేవాడు.వీరు ఆ బంగారాన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో తాకట్టుపెట్టి, డబ్బును తమ ఖాతాల్లో జమచేసి, కొంత కమిషన్ తీసుకుని మిగతా మొత్తాన్ని క్యాషియర్ రవీందర్‌కు బదిలీ చేసేవారన్నారు. ఇప్పటివరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ లెండింగ్ కంపెనీలలో ఎస్‌బీఎఫ్‌సీ, ఇండెల్ మణి, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, గోదావరిఖని అర్బన్, మణుప్పరం, ముత్తూట్ ఫైన్‌కార్పొరేషన్, ముత్తూట్ మిని ఫైనాన్స్‌స్‌లో 44 మంది పేర్లపై 142 గోల్డ్ లోన్లు తీసుకున్నారని సీపీ తెలిపారు.అలాగే, క్యాషియర్ నరిగె రవీందర్, బ్రాంచ్ మేనేజర్‌తో కుమ్మక్కై తన భార్య, మరిది, స్నేహితుల పేర్లతో తప్పుడు గోల్డ్ లోన్లు 42 మంజూరు చేసి, బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు (అంటే 4.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్లు చూపించారు) విత్‌డ్రా చేసుకున్నాడు.అంటే వాస్తవ నష్టం 21 కిలోల బంగారం విలువ. అలాగే క్యాషియర్ రవీందర్, ఏటీఎంలలో నగదు రీఫిల్ చేసే సమయంలో కూడా డబ్బు అపహరించేవాడు.దర్యాప్తు అధికారి ఇప్పటివరకు 3 బ్యాంకు అధికారులు,వారికి తోడ్పడిన 41 మందితో కలిపి మొత్తం 44 నిందితులను అరెస్టు చేమన్నారు.

ఈ కేసులో ఇప్పటివరకు ఎస్‌బీఎఫ్‌సీ, ఇండెల్‌మణి, గోదావరి అర్బన్, ముత్తూట్ మిని, ఐఐఎఫ్ఎల్ నుంచి 15.23 కిలోల బంగారు నగలు రికవరీ చేశామన్నారు.మిగతా బంగారు ఆభరణాలు ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మణుప్పరం, మంచిర్యాల ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్, ముత్తూట్ ఫైనాన్స్ చెన్నూర్, ముత్తూట్ ఫైనాన్స్ చెన్నూర్ నుంచి రికవరీ చేయాల్సి ఉందన్నారు.గోల్డ్‌లోన్ కంపెనీ మేనేజర్‌ల పాత్రపై విచారణ జరుగుతుందన్నారు.40 మంది నిందితులను అరెస్ట్ చేశామన్నారు.ఈ కేసును తక్కువ కాలంలోనే చాకచక్యంగా ఛేదించినందుకు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్, చెన్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్‌రావు, చెన్నూర్ రూరల్ సీపీ ఆర్.బన్సిలాల్, శ్రీరాంపూర్ సీఐ డి.వేణుచందర్, మంచిర్యాల రూరల్ సీఐ ఏ.అశోక్ , సీఐ కె.నరేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ బాబురావు, ఎస్ఐలు పి.సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్, శ్వేత, సంతోష్, లక్ష్మీప్రసన్న, కోటేశ్వర్, ఉపేందర్‌రావు, చంద్రశేఖర్, రవి, హెడ్‌కానిస్టేబుళ్లు శంకర్, రవి, పీసీలు రమేష్, ప్రతాప్, తిరుపతి, లింగమూర్తి తదితరులను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

బిజెపి పోలింగ్ బూత్ శ్రేణులు, బూత్ సమ్మేళన సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. ముఖ్యంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండి , బిజెపి శక్తి చాటి చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రధానంగా ఆరు గ్యారెంటీలు, 420 హామీల ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్ , కోమల ఆంజనేయులు, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎండి ముజీబ్, దురిశెట్టి సంపత్ , దూబాల శ్రీనివాస్, దండు కొమురయ్య, పుప్పాల రఘు, గుజ్జ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ లతో పాటు మండల, జోన్ అధ్యక్షులు, ప్రోగ్రాం ఇన్చార్జులు , మోర్చా బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు..ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి..

- కనీస వేతనం రూ.26వేలుగా అమలు చేయాలి..
- సీలింగ్ విధానాన్ని ఎత్తివేయాలి..
- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్..




గోదావరిఖని, జనంసాక్షి : భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టీయు కార్యాలయంలో జిల్లా సదస్సు ఆదివారం నిర్వహించారు.సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల్లో ప్రధానంగా సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, బసంతనగర్, గ్రామపంచాయతీ, మున్సిపల్, ప్రభుత్వ హాస్పిటల్ ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులతో పాటు స్కీమ్ వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.వేతనాలు, ఉద్యోగ రెగ్యులరైజేషన్, ఉపాధి, ఉద్యోగభద్రత, పనిగంటల భారం, పనిస్థలాల్లో రక్షణ తదితర సమస్యలతో పాటు వీడిఏ వర్తించే కార్మికులకు ఐదేళ్లకు ఒకసారి, అదివర్తించనీ వారికి రెండేళ్లకోసారి వేతనాలు సవరించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు.ఈ ప్రక్రియలో తీవ్రజాప్యం జరుగు తుందన్నారు.వేలాది పరిశ్రమలు అత్యంత ప్రమాదకర స్థితిలో నిర్వహించబడుతున్నాయని, ఫ్యాక్టరీలలో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికీ 40 వేల మంది కార్మికులు అత్యంత ప్రమాదకర స్థితిలోనూ మరో 5.వేల మంది తీవ్ర ప్రమాదకర స్థితిలో విధులు నిర్వహిస్తున్నారనీ అన్నారు.ఈ స్థితిలో వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్ కోడ్ ద్వారా ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ అధికారులను కుదించి లేబర్ ఫెసిలేటర్స్‌గా మార్చింది.ఈ సదస్సులో వేలాదిగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సదస్సుకు ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షత వహించగా ఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, జిల్లా నాయకులు చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, పి.స్వామి, కొంద్ర మొగిలి, ఎం.దుర్గయ్య, టీ.రాయమల్లు, ఎడ్ల రవికుమార్, ఎం.కొమరయ్య, బి.కొమరయ్య, రమేష్,పెరుక వెంకటస్వామి, ఓదెలు, పద్మ, రాజేశ్వరి, రాయమల్లమ్మ, బానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ‘కృష్ణవేణి’లో కుంకుమార్చన..

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో బాలగణపతి మండపంలో ఆదివారం విశేషమైన కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి కుంకుమార్చన..ప్రార్థనలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ మంజుల-శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భక్తిభావంతో జరిగే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆధ్యాత్మికశాంతి, ఏకత్వం తీసుకువస్తాయన్నారు.పండుగల స్ఫూర్తి తరతరాలకు అందించా లన్నదే మా ఆశయం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.